మండుతున్న నిత్యావసర ధరలు

- మార్కెట్‌కు రూ.1000 తీసుకెళ్లినా చిన్న సంచి నిండని వైనం
- సామాన్యులు కొనలేక అవస్థలు
- ధరల నియంత్రణకు చర్యలు చేపట్టని ప్రభుత్వం



కూడేరులో ఓ దుకాణంలో అమ్మకానికి ఉంచిన కూరగాయలు



కిరాణ సరుకులు

కూడేరు: మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలకు రెక్కలొచ్చాయి. కూరగాయల ధరలు , మసాలాల ధరలు రోజురోజుకూ కొండెక్కిపోతున్నాయి. పెరిగిన ధరలతో నిత్యావసర సరులు కొనాలంటో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా ఉంది. ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిత్యావసర సరకుల ధరలు తగ్గింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మారెట్లో కూరగాయల ధరలు ఇలా..

టమాటాలు రూ.40-50, పచ్చి మిర్చి రూ.60-80, క్యారెట్ రూ.40-60, చిక్కుడు కాయ రూ.50-60, బీనిస్ రూ.40-60, ఉర్లగడ్డ రూ.30-50, ఉల్లిగడ్డ రూ.30-40, బీర రూ.40-50, క్యాబేజీ రూ.30-40, బెండ రూ.40-50, చౌడే కాయ రూ.40-50, వంకాయ రూ.20-40, కాకరకాయ రూ.40-50 ధరలు పలుకుతున్నాయి.

కిరాణా సరుకుల ధరలు ఇలా....

ఎండు కొబ్బరి రూ.340-380, చింతపండు రూ.180-200, ఎండు మిర్చి రూ.200-220, కారం పొడి రూ.300-320, పసుపు రూ.220-250, ధనియాల పొడి రూ.180-200, కంది బేడలు రూ.110-120, ఉద్దిబేడలు రూ.120-140, బెల్లం రూ.55-60, చక్కెర రూ.46, ఉప్మా రవ్వ రూ.50-55, ఇడ్లీ రవ్వ రూ.45-50, గోధుమ పిండి రూ.40-50, శనగబేడలు రూ.90-100, వేరుశనగ విత్తనాలు రూ.110-140, ఫామాయిల్ రూ.100-120, వేరుశనగ నూనె రూ.140-150 ధరలు పలికాయి.

గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేద్దాం



శెట్టూరులోని రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి

శెట్టూరు:వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేద్దామని రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ ఎన్నికలో రాష్ట్ర కార్యదర్శితోపాటు జెడ్పీటీసీ మంజునాథ, ఎంపీపీ సోమనాథ రెడ్డి, కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు పాల్గొన్నారు. శెట్టూరు, బసంపల్లి గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శెట్టూరు గ్రామ అధ్యక్షుడిగా బసంపల్లి బోయ నాగేంద్ర, గ్రామ ఉపాధ్యక్షుడిగా గొల్ల గోపీనాథ, ప్రధాన కార్యదర్శి సిద్దం అశోక్ రెడ్డిని ఎంపిక చేశారు. వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, పార్టీ అనుబంధ సంఘ నాయ కులు శెట్టూరు తిప్పేస్వామి, హరినాథ రెడ్డి, మహాబలి, శ్యామ్ సుందర్ చౌదరి, మిద్దె సుధాకర్, నాయకులు వీరాంజనేయులు, రామాంజనేయులు, లింగప్ప, నాయకులు రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, నాగరాజు, గోపి, ఆనంద్ పాల్గొన్నారు.

అధికార దాహంతోనే అలవిగాని హామీలు

గత సార్వత్రిక ఎన్నికల్లో అధికారం కోసం కూటమి నేతలు అబద్ధపు హామీలు ఇచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శ బోయ తిప్పేస్వామి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ' రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథ రెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, మాజీ ఎంపీపీ రామ భీమప్ప, పార్టీ అనుబంధ విభాగాల నాలయకులు హరి నాథ రెడ్డి, తిప్పేస్వామి, మహాబలి, ప్రతాప్, మిద్దె సుధాకర్, శ్యామ్ సుందర్ చౌదరి, నాగేంద్ర, రఫీ, నాయకులు వీరాంజనేయులు, రామాంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, పాలయ్య, లింగప్ప, నాగరాజు, నాగేంద్ర రెడ్డి, గోపి, తంజిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే అర్హులందరికీ పథకాలు



సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: జగనన్న పాలనలోనే అన్ని సంక్షేం పథకాలు వర్తించాయని, పాలన బాగుండేదని పలువురు మహిళలు వైఎస్సార్‌సీపీ నాయకుల దృష్టికి తెచ్చారు. గురువారం మండలంలోని బిదరకుంతం, మీన్లహళ్లి, గరుడచేడు, తుంబిగనూరు, నాగేపల్లి గ్రామాల్లో 'బాబూ ష్యూరిటీ... మోసం గ్యారంటీ' కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉషారాణి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, ఎంపీపీ వండ్రయ్య, తుంబిగనూరు, బిదరకుంతం సర్పంచులు ఫణీంద్రగౌడ్, హనుమంతప్ప, ఎంపీటీసీ జయరాంలు ఇంటింటా వెళ్లి కూటమి పాలనపై అడిగి తెలుసుకున్నారు. 'ఆడబిడ్డ నిధి', డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు, 50 ఏళ్లకు పింఛన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు అందుతున్నాయా? లేదా? అని వైఎస్సార్‌సీపీ నాయకులు అడగ్గా... పథకాలేవీ అందలేదని మహిళలు వాపోయారు. జగనన్న సీఎంగా ఉన్నప్పుడే పథకాలొచ్చేవన్నారు. పంట బీమా చెల్లిస్తున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది అకాల వర్షాలకు వేరుశనగ పంటలు దెబ్బతింటే ఇన్‌స్రూ గానీ పంట నష్ట పరిహారం గానీ ఇవ్వలేదన్నారు. గరుడచేడు సర్పంచు వన్నూరుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాష్, గోవర్ధన్‌రెడ్డి, మీన్లహళ్లి రమేష్, బి.ఆంజనేయులు, వడ్డే రవీంద్ర, కాడెప్ప, బెస్త గోవిందు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు, పెనకలపాడు సర్పంచు రామాంజినేయులు, వైస్ సర్పంచు గలిబే అనిల్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు చిన్నసర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా శ్రావణమాస సందడి



ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీదేవి



పూజకు సిద్ధమైన రాయదుర్గంలోని మహాలక్ష్మీదేవి మూలవిరాట్

- నేడు వరలక్ష్మి వ్రతం ఆచరణకు ఏర్పాట్లు
- ముస్తాబైన ఆలయాలు

రాయదుర్గం/ రాయదుర్గం టౌన్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఊరూరా శ్రావణమాసం, వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. గురువారం ఆయా ప్రాంతాల్లో పూలు, పండ్లు, గాజులు, వస్త్ర దుకాణాల వద్ద కొనుగోలుదారులతో సందడి నెలకొంది. ప్రధాన కూడళ్లన్నీ రద్దీగా మారాయి. అష్టలక్ష్ముల్లో వరలక్ష్మి దేవికి ప్రత్యేకత ఉంది. శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయనేది భక్తుల నమ్మకం. శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలోని అమ్మవారి ఆలయాలు సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలకు ముస్తాబయ్యాయి. శుక్రవారం జరిగే వరలక్ష్మీ వ్రతం పూజా సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్ ఏరియాల్లో జనంతో సందడి నెలకొంది. కోటేమఠం మున్సిపల్ హై స్కూల్ వద్ద వెలసిన మహాలక్ష్మి ఆలయంలో వ్రత పూజ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. 7వ వార్డులోని శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో వెలసిన వరలక్ష్మీ అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతం కోసం ఏర్పాట్లు చేశారు.

ప్రతి ఇంటా సౌభాగ్యం కలగాలి



మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ప్రతి ఇంటా సౌభాగ్యం, ఐశ్వర్యం, సిరిసంపదలు కలగాలని, వరాల తల్లి వరమాలక్ష్మిదేవి ఆశీస్సులు కలగాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ఆకాంక్షించారు. మహిళలందరికీ వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు. స్వగృహంలో ప్రత్యేక పూజలకు సిద్ధంచేశారు.

ఆర్టీసీ ఎన్ఎంయూ నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్టీసీ ఎన్ఎంయూ నూతన కార్యవర్గ సభ్యులు

రాయదుర్గంటౌన్: ఏపీఎస్ ఆర్టీసీ రాయదుర్గం డిపో ఎన్ఎంయూఏ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అజీజీయా షాది హాల్‌లో జోనల్ సహాయ కార్యదర్శి ఎండీ షఫీ అధ్యక్షతన ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎన్ఎంయూ డిపో కార్యదర్శిగా హెచ్.తిప్పేస్వామి, అధ్యక్షుడిగా రామాంజనేయులు, డిపో చైర్మన్‌గా కేఎస్ వలి, చీఫ్ అడ్వైజర్లుగా బీవై స్వామి, బీపీ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా రమేష్, ఉపధ్యక్షుడిగా కరిబసప్ప, యోగేంద్రకుమార్, రమణ, సంయుక్త కార్యదర్శులుగా తిమ్మరాజు, బాలాజీ, అనదపు కార్యదర్శిగా నాయక్, రాఘవ, శర్మస్, సహాయ కార్యదర్శులుగా చిట్టెమ్మ, సుకన్న, ట్రెజరర్లుగా ప్రసాద్, వెంకటేశ్వర్లు, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులుగా దూద్‌పీరా, సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శి నాగరాజు, జోనల్ కార్యదర్శి డీఎస్‌రెడిడ, రీజనల్ చైర్మన్ సూరిబాబు మాట్లాడారు. ఆర్టీసీ స్థలాలను లీజును వ్యతిరేకిస్తూ ఈ నెల 12, 13 తేదీల్లో ధర్నా చేయనున్నట్లు చెప్పారు.

బీటీపీకి కొనసాగుతున్న వరద నీరు

గుమ్మఘట్ట: నియోజకవర్గంలో పేరుగాంచిన బైరవానితిప్ప ప్రాజెక్టుకు వరదనీరు కొనసాగుతోంది. 600 క్యూసెక్కుల వరద నీరు ఇన్‌ఫ్లో వస్తున్నట్లు జలవనరుల శాఖ ఏఈ హరీష్ గురువారం తెలిపారు. బీటీపీ నిలువ సామర్థ్యం 1,655 అడుగులుకాగా, ప్రస్తుతం 1,643 అడుగులకు చేరుకుందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో తగ్గుతున్నట్లు ఆయన తెలిపారు.

బహిరంగ వేలం వాయిదా



బహిరంగ వేలంలో పాల్గొన్న అధికారులు

ఉరవకొండ రూరల్: మండలంలోనిపెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో గురువారం నిర్వహించిన వేలంపాట వాయిదాపడిందని ఈఓ రమేష్ బాబు తెలిపారు. గురువారం టెంకాయలు విక్రయ దుకాణం, తలనీలాలు, సప్లయర్స్ అద్దె, బియ్యం బేడలు, కొబ్బరి చిప్పల సేకరణ హక్కు కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేశారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రసాద్ రూ.24.80 లక్షలకు టెంకాయలు విక్రయ దుకాణాన్ని దక్కించుకున్నాడు. చిన్న ముష్టూరుకు చెందిన చిన్న మల్లి రూ.6.85 లక్షలకు కొబ్బరి చిప్పల సేకరణ హక్కును సొంతం చేసుకున్నాడు. సప్లయర్స్ సామాన్లు, తలనీలాలు, కలగలుపు బియ్యం బేడల సేకరణ వేలం పాట వాయిదా పడింది. కార్యక్రమంలో పోలీసులు , ఆలయ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి



ఉరవకొండలో దీక్ష చేస్తున్న ఆనందరాజు

ఉరవకొండ: స్థానిక పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న శ్రీగాంధీ హరిజన్ హాస్టల్ ప్రాంగణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ కమిటీ సభ్యుడు పాల్తూరు ఆనందరాజు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్ద ఎత్తున దళితులు మద్దతు తెలిపి, దీక్షకు సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి దళిత, గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీసుగ గోపాల్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని దళితుల కోసం ఖాళీగా ఉన్న గాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం దీక్షను కమిటీ సభ్యుడు ఆనందరాజుతో విరమింపజేశారు.

కూటమి పాలనపై వ్యతిరేకత

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్రంలో కూటమి పాలనపై ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. గురువారం పట్టణంలోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నియోజవర్గం సీపీఐ ప్రతినిధుల మహాసభ నిర్వహించారు. అనంతరం నియోజవర్గం సీపీఐ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తెలిపారు. నియోజవర్గం కార్యదర్శిగా 3వ సారి గోపాల్ ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శి నరసింహులు, మరో 55 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

హైమాస్ లైట్ల ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

రాయదుర్గంటౌన్: ఎట్టకేలకు పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్లలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌లో 25 కొత్త హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు. అనంతపురం రహదారి ఆర్అండ్‌బీ వద్ద నుంచి పాత బస్టాండ్, మొలకాల్మూరు రోడ్డు వరకు దాదాపు 96 హైమాస్ లైట్లు ఉన్నాయి. వీటిలో 20కిపైగా లైట్లు వెలగక రాత్రిపూట వాహనదారులు ఇబ్బందులు పడేవారు. ' హైమాస్ లైట్ల నిర్వహణ అస్తవ్యస్తం' శీర్షికన గత నెలలో 'సాక్షి'లో ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ అధికారులు గురువారం నుంచి పట్టణంలోని దాదాపు 25 కొత్త హైమాస్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు ఏఈ నరసింహులు తెలిపారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం



జీఎంఎస్‌కే, ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అసిస్టెంట్లను సన్మానిస్తున్న సర్పంచ్, అధికారులు

కూడేరు: కరుట్లపల్లి సచివాలయంలో పని చేసిన మహిళా పోలీసు దేవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నవీన్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజ్ కుమార్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబుళమ్మ, పంచాయతీ కార్యదర్శి హరి, సచివాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

గుమ్మఘట్ట: విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కళ్యాణదుర్గం డివిజన్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గంగాద్రి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వార్డెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్‌డీఓ వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మాదకద్రవ్యాలు- అక్రమ రవాణా' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వసంత్‌బాబు, డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసిస్తే భవిష్యత్ బంగారు బాట అవుతుందన్నారు. చదువుకోవాల్సిన వయస్సులో మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేయడం, సేవించడం నేరం అన్నారు. సీఐ యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొనంకి శ్రీధర్, ఉపాధ్యాయులు సూర్య, నాగిరెడ్డి, శ్యామ్, ప్రసాద్ జోష్ట, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల చోరీ

కళ్యాణదుర్గం రూరల్: మహిళ ప్రయాణికురాలి వద్ద ఉన్న బ్యాగ్‌లోని 10 తులాల బంగారు ఆభరణాలు మాయమయ్యాయి. అనంతపురం నగరానికి చెందిన బాధిత మహిళ తెలిపిన మేరకు... గురువారం ఉదయం కర్ణాటకలోని పరుశురాంపురం గ్రామానికి వెళ్లేందుకు అనంతపురం నుంచి ఆర్టీసీ బస్సులో కళ్యాణదుర్గానికి ఆమె చేరుకుంది. కళ్యాణదుర్గం బస్టాండులో తన బ్యాగ్‌ను చూసుకోగా అందులో ఉంచిన 10 తులాల బంగారు నగలు కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన ఆమె వెంటనే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందిస్తున్న లయన్స్ సభ్యులు

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 250 మంది గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేదమూర్తిల ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కిట్లు అందించారు. ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ వినీత మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు అమృతంతో సమానమని, నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రీజినల్ చైర్మన్లు గణేష్‌బాబు, కృష్ణమోహన్, నాగేశ్వరావులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులను మోసం చేసిన ప్రభుత్వం

ఉరవకొండ: ఎన్నికల సమయంలో చంద్రబాబు హజ్ యాత్రికులకు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చి, అమలు చేయకుండా మోసం చేసినట్లు ఉరవకొండ మాజీ ఎంపీటీసీ సభ్యులు, మైనార్టీ నాయకులు, హజ్‌యాత్రికుడు శిలార్ మగ్బూల్ గురువారం విలేకరులతో మాట్లాడారు. 2025 హజ్ యాత్రకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వందలాది మంది ముస్లింలు వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల నుంచి హజ్‌కు బయలు దేరారన్నారు. అయితే ప్రభుత్వం కేవలం విజయవాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్లిన వారికి మాత్రమే పరిహారం రూ.లక్ష మంజూరు చేసిందన్నారు.

క్లుప్తంగా

కేటీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రాయదుర్గంటౌన్: ఉన్నత విద్యాశాఖ ఆర్‌టీఐ యాక్ట్-2025 అంశంపై నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వపు, చర్చాగోష్టి, క్విజ్ పోటీల్లో రాయదుర్గం కేటీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కడపలో జరిగిన జోనల్ స్థాయి వ్యాస రచన పోటీల్లో మైక్రోబయాలజీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఓమేశ్వరి వాణి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ నెల 11న విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఓమేశ్వరిని ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరీసా ఫిర్దోస్, కిరణ్ జక్కల, గోవర్ధన్, బాల నరసింహులు, బాబు, నారాయణ, పాలరాజ్, వినోద్‌కుమార్, రఘు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ప్రజలు

కణేకల్లు: ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. రాయదుర్గం నియోజకవర్గ ఆర్డీటీ అభిమాన సంఘం ఇన్‌చార్జ్ వెంకటేశులు మాట్లాడారు. అనంతపురం జిల్లాలో ఆర్డీటీ ఎంతో సేవ చేస్తోందన్నారు. అనంతరం డీటీ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆర్డీటీ అభిమాన సంఘం నాయకులు దయానిధి, గోపాల్, సురేష్, దేవరాజు పాల్గొన్నారు.

ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలని నిరసన

కూడేరు: ఆర్డీటీ సేవలు పునరుద్ధరించాలని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి తెలిపారు.గురువారం కూడేరులో అనంతపురం- బళ్లారి ప్రధాన రహదారిపై ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. కార్యక్రమంలో పరిరక్షణ జేఏసీ సభ్యులు సంజీవరాయుడు, లక్ష్మన్న, చంద్రశేఖర్, రమణ, మారెన్న, అభిరామ్, అంజి, సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, అక్కమ్మ, యశోదమ్మ, లలిత, ఆర్డీటీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జిహ్వేశ్వర జయంతి



జిహ్వేశ్వర రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శ్రీహటకేశ్వర స్వామి ఆలయంలో స్వకులసాలి సమాజ బాంధవుల మూలపురుషుడైన జిహ్వేశ్వరస్వామి జయంతి గురువారం వైభవంగా నిర్వహించారు. ఆల యంలో స్వామికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, స్వామి సంక్షిప్త చరిత్ర పఠనం చేశారు. సమా జ సత్రంలో స్వామికి నామకరణ మహోత్సవాన్ని కనుల పండవగా నిర్వహించారు. జిహ్వేశ్వరస్వామి భావ చిత్రపటాన్ని, ఉత్సవమూర్తిని వెండిరథంపై ఉంచి ఊరేగించారు.

హెచ్ఎంకు ఘన సన్మానం



హెచ్ఎం జయరామిరెడ్డికి సన్మానం చేస్తున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు

కణేకల్లు: పుల్లంపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ యర్రగుంటకు బదిలీపై వెళ్లిన జయరామిరెడ్డికి గ్రామస్తులు గురువారం సన్మానించారు. హెచ్ఎంగా జయరామిరెడ్డి అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించారన్నారు. అనంతరం గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మి ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీదేవీ, సరోజ, అంగన్‌వాడీ వర్కర్ జ్యోతి, గ్రామపెద్దలు స్టోర్ నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



తల్లిపాల ముగింపు వారోత్సవాల్లో పాల్గొన్న సీడీపీఓ లక్ష్మీప్రసన్న, అంగన్‌వాడీ సిబ్బంది

కళ్యాణదుర్గం రూరల్: తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. గురువారం పట్టణంలోని ఐసీడీపీ కార్యాలయంలో తల్లి పాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ తల్లిపాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు జి.ఎం నాయుడు కుమార్తె శ్రావణి, వెంకటేష్ నాయుడు వివాహ వేడుకలకు సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. గురువారం బొమ్మనహాళ్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నాయకులు ఎల్. లోకేష్, పరమేశ్వర, డాక్టర్ బసప్ప, ఫోటో బసవరాజు, జయరామ్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి, ప్రభాకర్ గౌడ్, తిప్పేస్వామి, లింగన్న, ఆంజినేయులు, నాగరాజు మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు శుభకార్యంలో..



శుభకార్యంలో పాల్గొన్న తలారి రంగయ్య, నేతలు

కళ్యాణదుర్గం రూరల్: కంబదూరులో ఎంపీటీసీ నాగలక్ష్మి, మీసేవ కుమార్ నూతన గృహ ప్రవేశ వేడుకలో మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత ఉమామహేశ్వరనాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూర్ తిమ్మరాయుడు, జిల్లా కోర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, లాయర్ హనుమంతురెడ్డి, జిల్లా డాక్టర్ విభాగం బొమ్మయ్య, మండల కన్వీనర్లు హనుమంతురాయుడు, వడ్డే వెంకటప్ప, ఎంఎస్ రాయుడు, సర్పంచ్ చంద్రశేఖర్, సర్పంచ్ భర్త హరి, నాయకులు రామాంజనేయులు, అంజి, ఓంటారెడ్డిపల్లి వెంకటేశులు, నూతిమడుగు రామ్‌మోహన్, భీమేష్, నీలి శంకరప్ప, కిరణ్, బాలరాజు, వెట్టి నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులంటే చిలకనెందుకు?

కళ్యాణదుర్గం రూరల్: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు గిరిజనులంటే ఎందుకంత చిన్న చూపు అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కాశీరాం నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలను నియోజవర్గం వ్యాప్తంగా టీడీపీ నేతలు నిర్వహించారన్నారు. కళ్యాణదుర్గం మండలం పరిధిలోని నుసికొట్టాల తండాలో గిరిజనులతో కలిసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారని, అయితే అదే గ్రామంలో మంగిబాయి అనే మహిళ అనారోగ్యంతో మృతిచెంది, గ్రామంలో విషాధం నెలకొందని, అయినా అమిలినేని పుట్టిన రోజు వేడుకలు గిరి జన మహిళలతో కలిసి జరుపుకోవడం సరికాదన్నారు. కూటమి నేతలకు గిరిజనులంటే చిన్న చూపన్నారు.

సీపీఐ నేత శివన్నకు నివాళి



శివన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఉరవకొండకు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు శివన్న (80) మృతదే హం వద్ద వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అశోక్, పార్టీ రాష్ట్ర నాయకులు తేజోనాథ్ గురువారం నివాళులర్పించారు. వీరితో పాటు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, పార్టీ అనుబంధ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, పార్వతీప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, చెంద్రాయుడు, సుల్తాన్, రమణ, శ్రీధర్, వెంకటేసులు, గన్నేమల్లేసులు నివాళులర్పించారు.

ఆటో డ్రైవర్‌కు గాయాలు

కూడేరు: మండలంలోని గొటుకూరు వద్ద అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ రామకృష్ణ గాయపడ్డాడు. అనంతపురానికి చెందిన రామకృష్ణ లగేజీని కూడేరుకు తీసుకువెళ్లి తిరిగి వెళ్తుండగా, ప్రమాదం జరిగింది.